



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు 11


ఎల్‌పీజీ సిలిండర్ హోం డెలివరీ పేరుతో

# అక్రమ వసూళ్లు



★ 14.37 లక్షల గ్యాస్ కనెక్షన్లు...!

★ ఒక్క సరఫరాకే రూ. 7– 14 కోట్ల అక్రమ వసూళ్లు!

★ మాటలకే పరిమితమైన పౌరసరఫరాల శాఖ.. పర్యవేక్షణ లోపమా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్ హోం డెలివరీ పేరుతో సాగుతున్న అక్రమ అదనపు వసూళ్ల వ్యవహారం రోజురోజుకీ తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. అక్రమ వసూళ్లు చట్టవిరుద్ధమని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, అవి క్షేత్రస్థాయిలో అమలుకావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి పర్యవేక్షణ లోపం ఉందన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో ఒక్కో సిలిండర్‌పై రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు



చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల భారంతో ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఈ అక్రమ వసూళ్లు నెలనెలా తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని వారు వాపోతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం సుమారు 14,37,400 ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 5,10,000 సింగిల్ కనెక్షన్లు, 8,52,000 డబుల్ కనెక్షన్లు ఉండగా, దీపం పథకం కింద 70,000, ఉజ్వల పథకం కింద 7,000, సీఎస్సార్ కేటగిరీ కింద 3,400 కనెక్షన్లు ఉన్నాయి. ఈ అన్ని కనెక్షన్లకు

మిగతా 2లో

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారినిదర్శించుకున్న స్పీకర్

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దేవున్ని వేడుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 30): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన కూతురు గడ్డం అనన్య తో కలిసి ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలు,వికారాబాద్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా సంతోషంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నారు.



## కంటిశుక్లాల ఆపరేషన్లతో.. సుంకిరెడ్డికి పేద ప్రజల నీరాజనాలు

◆ ఆర్థిక ఇబ్బందులతో కన్నవారు కూడ పట్టించుకోకుంటే మాకు పెద్ద కొడుకులా కంటిచూపును ప్రసాదించారని సుంకిరెడ్డి సేవాభావాన్ని కీర్తించిన వివిధ గ్రామాల పేదలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): వృధాప్యంతో కన్నవారిపై ఆధారపడి కంటిచూపు లేమితో కాలం వెల్లదీస్తున్న తమను ఆర్థిక ఇబ్బందుల మూలంగా సొంతవారు కూడ పట్టించుకోకున్నా వేల రూపాయల సొంత డబ్బులతో మాకు పెద్ద కొడుకులా కంటి శుక్లాల ఆపపరేషన్లు చేయించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని జీవితాంతం మరువబోమని కల్వకుర్తి నియోజకవర్గంలోని

మిగతా 2లో

## అడుగడుగున గుంతలు.. ప్రయాణం సాగేది ఎలా..?



గుంతల మయంగా మారిన పోలెపల్లి ప్రధాన రహదారి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 30: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామం నుండి పోలేపల్లి గేట్ వరకు ఉన్న ప్రధాన రహదారి అడుగడుగున గుంతలు పడి అధ్వాన్నంగా తయారైనది. ఈ గుంతల మీదుగా ప్రయాణం చేయడం ఎలా అని పలువురు వాహనదారులు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. పేరుకే బీటీ రోడ్డు అని, రోడ్డుపై ఉన్న మొత్తం బిటి కొట్టుకుపోయి వర్షాకాలంలో అడుగడుగునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినాయని వారు వివరించారు. దీంతో కేవలం ఆరు కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రోడ్డుపై రోజు ప్రయాణం చేసే మాలేపల్లి, పోలేపల్లి గ్రామాలు, పలు తాండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా వంగూరు మండలం సిర్సనగండ్ల గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన సీతారాముల దేవాలయానికి సైతం దూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులు ఇదే రోడ్డుపై ప్రయాణం సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు. రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని వారు వివరించారు. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయా గ్రామాలు, తండాల ప్రజలు కోరుతున్నారు.

### ఎల్‌పీజీ సిలిండర్ హోం డెలివరీ పేరుతో

# అక్రమ వసూళ్లు

**మొదటిపేజీ తరువాయి...**

ప్రభుత్వ రంగ గ్యాస్ ఏజెన్సీల ద్వారానే సిలిండర్లు సరఫరా అవుతున్నాయి. జిల్లాలో ప్రతి వినియోగదారుడు సగటున 45 నుంచి 60 రోజులకు ఒక సిలిండర్ వినియోగిస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన ఒక్కో సిలిండర్‌పై రూ.50 అదనంగా వసూలు చేసినా ఒక్కసారి సరఫరాకే రూ.7 కోట్లకు పైగా అక్రమ వసూలు జరుగుతున్నట్లు అంచనా. అదే రూ.100 వసూలు చేస్తే ఈ అక్రమ ఆదాయం రూ.14 కోట్ల వరకు చేరుతుందని తెలుస్తోంది. నెలనెలా ఇదే పరిస్థితి కొనసాగితే, ఏటా వందల కోట్ల రూపాయల మేర అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు జిల్లావ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కీసర గ్రామానికి చెందిన గృహిణి రాలైన కవిత మాట్లాడుతూ,.. తాము ఏడాదికి సగటున ఎనిమిది సిలిండర్లు వినియోగిస్తామని, ఒక్కోసారి రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తే తమలాంటి పేద కుటుంబాలపై ఎంతటి భారం పడుతుందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ వసూళ్లు ఎన్నాళ్లుగానో కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు. గ్యాస్ సరఫరాదారులను ప్రశ్నిస్తే, ఏజెన్సీ ఆదేశాల మేరకే వసూలు చేస్తున్నామని, పై స్థాయి వరకు మామూళ్లు ఇవ్వాల్సి ఉంటుందని సంకేతాలిచ్చే విధంగా సమాధానాలు ఇస్తుండటం వినియోగదారుల్లో మరింత అనుమానాలకు దారి తీస్తోంది. ఇటీవల జిల్లా స్థాయి సమీక్ష సమావేశాల్లో అక్రమ వసూళ్లపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటించారు. అవసరమైతే లైసెన్స్ రద్దు వరకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. అయితే ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు, కేసులు, లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు



కనిపించకపోవడం గమనార్హంగా మారింది. ఈ వ్యవహారం వెనుక నెలవారీ మామూళ్ల తతంగం నడుస్తోందన్న అనుమానాలను వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ వసూళ్ల రూపంలో వసూలవుతున్న సొమ్ములో కొంత భాగం నెలనెలా పైకి చేరుతుందన్న గుసగుసలు జిల్లావ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఇదే కారణంగా పౌరసరఫరాల శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని, కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.క్షేత్రస్థాయిలో డెలివరీ సిబ్బంది నుంచి ఏజెన్సీల వరకు ఒక వ్యవస్థబద్ధమైన మామూళ్ల గొలుసు పనిచేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులకు ఈ సమాచారం చేరుతున్నా, ఇప్పటివరకు స్పష్టమైన విచారణలు, ఆకస్మిక తనిఖీలు, శిక్షాత్మక చర్యలు చేపట్టకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోందని వినియోగదారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇకనైనా పౌరసరఫరాల శాఖ మాటలకే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయాలని, అక్రమ వసూళ్లపై ఉదాహరణాత్మక చర్యలు తీసుకోవాలని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై బహిరంగంగా కేసులు నమోదు చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమ సంపాదన వెనుక ఉన్న అసలు నిజాలపై త్వరలోనే మరో కథనం...!

# షాబాద్‌లో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### హాజరైన సంకెపల్లి గూడ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య

**షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):** షాబాద్ మండల పరిధిలోని రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శ్రీను పంతులు చేత గ్రాస్తులందరు కలిసి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి సంకపల్లి గూడ గ్రామ సర్పంచ్ కుమ్మరి లావణ్య చెన్నయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటే అనేక జన్మల పుణ్యఫలమని వారు అన్నారు. ఈ కార్యకమంలో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# కంటిశుక్లాల ఆపరేషన్లతో.. సుంకిరెడ్డికి పేద ప్రజల నీరాజనాలు

**మొదటిపేజీ తరువాయి...**

వివిధ మండలాల పేదలు పేర్కొన్నారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయల ఆస్తులు కలిగిన ఎందరో నాయకులు ఉన్నప్పటికి మాలాంటి పేదల మేలు కొరకు నిస్వార్థంగా కోట్ల రూపాయలను వెచ్చిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి సాటిరారని వారు కీర్తించారు. ఈమేరకు మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న పలువురిని మేజర్‌న్యూస్ పలుకరించగా వారందరు తమ కంటిచూపు సమస్య తీరి ఆనందంగా ఉన్నట్లు, తమ ఆనందానికి తోడ్పాటున ఒదించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలను కొనియాడారు.

**ఆపరేషన్‌తో కంటి పొరతో పడ్డ ఇబ్బందులు పోయాయి : గౌని యాదమ్మ**

నా ఎడమ కంటిలో పొర వచ్చి చూపు అసలే కనపడకపోతుండే హైద్రాబాద్‌లో కంటి ఆపరేషన్‌కు 40వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెపితే అంతస్థోమత లేక ఆపరేషన్ చేయించుకోలేదు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సారు మాకు ఆపరేషన్ చేయించిన తర్వాత చూపు మంచిగా కనిపిస్తున్నది.





**పెద్ద లీడర్లు ఉన్నా.. ఎవరు పేదల కొరకు సుంకిరెడ్డి సారులా పనిచేస్తలేరు**
**బన్నె యాదయ్య – అప్పారెడ్డిపల్లి**

కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ రాజకీయపార్టీలల్లో అనేకమంది పెద్ద పెద్ద లీడర్లు ఉన్నాగాని ఎవరు కూడ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సారులాగా పేదల మేలు కొరకు పనిచేస్తలేరు. నేను ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లులో ఇంతకుముందు ఏర్పాటుచేసిన కంటివైద్య శిబిరాలను చూసాను కాని మాడ్గులలో వేలాది మందికి సుంకిరెడ్డి సొంత నిధులతో ఖరీదైన కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించి కంటిచూపును ప్రసాదించిన ఆయన మేలును మరువలేము.

**ఆపరేషన్ చేయించాక కంటిచూపు మంచిగా కనిపిస్తున్నది: నారోజు కనకాచారి – అవురుపల్లి**

నా ఎడమకంటిలో పొర వచ్చి కనుచూపు లేక తీవ్ర ఇబ్బంది పడ్డాను. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సారు ఒక్క రూపాయి ఖర్చు లేకుండ కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిసి 27వ తారీఖున కంటి చెకప్ చేయించుకున్నాక వైద్యులు ఆపరేషన్ చేసి పొరను తొలగించారు. ఇప్పుడు నా కనుచూపు చాల బాగ కనిపిస్తున్నది. మాలాంటి పేదలకు కంటిచూపును ప్రసాదించిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బాగుండాలి.





**రెండుమూడు నెలలుగా కంటిపొరతో పడ్డ ఇబ్బందులు తొలగిపోయాయి : కలకొండ మొగులయ్య – కలకొండ**

ఎడమ కంటిలో పొరవచ్చి ఆసుపత్రిలో చూయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేక రెండు మూడు నెలల నుండి ఇబ్బందులు పడ్డాను. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సారు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలుసుకొని ఈనెల 27న క్యాంప్‌కు వస్తే డాక్టర్లు పరీక్షించి ఆపరేషన్ చేసి కంటి పొరను తొలగించారు. ఇప్పుడు నా కన్ను చాలబాగ కనిపిస్తున్నది. సుంకిరెడ్డి సారు మేలును ఎన్నటికి మరువలేము.

# ముక్కోటి శోభ – ఉద్దెమర్రిలో ఘనంగా వైకుంఠ ఏకాదశి



- ఉత్తర ద్వార దర్శనంతో ఆధ్యాత్మిక వైభవం
- సుప్రభాత సేవలో వజ్రేష్ యాదవ్ దంపతులు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః హిందువుల అత్యంత పవిత్ర పర్వదినాల్లో ఒకటైన వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) వేడుకలు మంగళవారం ఉద్దెమర్రి గ్రామంలో భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. పురాణాల ప్రకారం మహావిష్ణువుకు ప్రీతికరమైన ఉత్తర ద్వారం ద్వారా దర్శనం మోక్షదాయకం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలు, జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ ఉద్దెమర్రి గ్రామంలో ఉన్న శ్రీ విష్ణు –శివాలయం (అక్కన్న?మాదన్న ఆలయం / శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం) పర్వదిన వేడుకల కోసం ఘనంగా అలంకరించారు. ఆలయ పూజారి, గ్రామ పురోహితుడు త్రిగుల్ల వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడంతో భక్తులు క్రమశిక్షణతో దర్శనం చేసుకున్నారు. సుప్రభాత సేవలో వజ్రేష్ యాదవ్ దంపతులువైకుంఠ ఏకాదశి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తన సతీమణితో కలిసి ఉద్దెమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 2 గంటల సమయంలో నిర్వహించిన సుప్రభాత సేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యాలు, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు.ఆలయ కమిటీ ఘన ఏర్పాట్లుఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ వెంకటగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, ఆకుల నాగేష్, బురిగళ్ల రమేష్ పర్యవేక్షణలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుప్రభాత సేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, ప్రసాద వితరణ, భద్రతా ఏర్పాట్లు సక్రమంగా చేపట్టారు. ఉత్తర ద్వార దర్శన మహత్యం: పురాణాల ప్రకారం ఈ పవిత్ర దినాన వైకుంఠంలోని సప్తద్వారాలు తెరుచుకుంటాయని విశ్వాసం. మహావిష్ణువు గరుడ వాహనంపై ముక్కోటి దేవతలతో కలిసి భక్తులకు దర్శనమిస్తాడని నమ్మకం. ఉత్తర ద్వార దర్శనం భక్తులకు సుఖసంతోషాలు, ఐశ్వర్యం ప్రసాదించడమే కాకుండా పితృదేవతలకు స్వర్గప్రాప్తి కలిగిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివన్నగారి ఆంజనేయులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, ఆర్‌టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, బొద్దుల వెంకటగిరి ప్రసాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తుంకి రమేష్,ఎద్దు నగేష్ యాదవ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ
- మేడ్చల్ జిల్లాలో **756.43** మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- పీఏసీఎస్‌లు, ప్రైవేట్ డీలర్ల వద్ద సజావుగా సరఫరా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియా ఫెర్టిలైజర్ నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె.చంద్రకళ తెలిపారు. మంగళవారం రోజు నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 756.43 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ లభ్యంగా ఉందని వెల్లడించారు. జిల్లాలో ప్రస్తుతం పీఏసీఎస్‌ల వద్ద 111.105 మెట్రిక్ టన్నుల, ప్రైవేట్ రిటైలర్ల వద్ద 189.855 మెట్రిక్ టన్నుల, మార్క్‌ఫెడ్ బఫర్‌లో 455.47 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. షామీర్‌పేట, మేడ్చల్, మూడుచింతలపల్లి, ఘట్‌కేసర్, కీసర తదితర మండలాల్లోని వివిధ పీఏసీఎస్‌లు మరియు లైసెన్స్‌ధారీ ఫెర్టిలైజర్ డీలర్ల వద్ద యూరియా సరఫరా సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా సమీపంలోని పీఏసీఎస్‌లు లేదా లైసెన్స్‌ధారీ ఫెర్టిలైజర్ డీలర్లను సంప్రదించి యూరియా ఫెర్టిలైజర్ పొందవచ్చని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా వ్యవసాయ శాఖ స్టాక్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ అందుబాటులో ఉంచుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# పరిశుభ్రతే ప్రజారోగ్యానికి పునాది

- ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌పై అధికారుల పర్యవేక్షణ
- నగరాన్ని శుభ్రంగా ఉంచడమే లక్ష్యం
- జవహర్‌నగర్‌లో జోనల్ కమిషనర్ తనిఖీలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 29, 2025 నుంచి జనవరి 31, 2026 వరకు నిర్వహిస్తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా మంగళవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వాన్ జవహర్‌నగర్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా శానిటేషన్ పనుల నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌తో పాటు పవర్ ప్లాంట్‌ను సందర్శించి వ్యర్థాల నిర్వహణ విధానాలపై సమీక్ష నిర్వహించారు. చెత్త సేకరణ, తరలింపు, శుద్ధి ప్రక్రియలు ప్రజారోగ్యానికి భద్రత కలిగేలా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# బాల్య వివహాలు,బాల కార్మిక వ్యవస్త నిర్మూలన




మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30 )బాల్య వివహాలు బాల కార్మిక నిర్మూల న ఆయా గ్రామాల సర్పంచ్‌లు,గ్రామ పెద్దలకే సాధ్యమని బాల్య వివాహాలుబాల కార్మికులు అభివృద్ధికి గొడ్డలి పెట్టనీ మర్పల్లి యస్.ఐ అబ్దుల్ రహూఫ్ సిరిపురం వసతిగృహం సంక్షేమ అధికారి తుల్జారాం గౌడ్‌లు అన్నారు.మర్పల్లి మండలంలోని తుమ్మల పల్లి గ్రామంలో సర్పంచ్ కే రాజు ఆద్వర్యంలో మంగళవారము పౌరహకుకల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా యస్.ఐ రహూఫ్,వార్డెన్ తుల్జారాం గౌడ్‌లు అన్నారు.గ్రామాలలోబాల్య వివాహాలు,బాల కార్మికులు ఉండడం వలన అటు అడ పిల్లలు శరీరకంగా,మానసికంగా నశించి పోతారనీ ఇక చదువుకునే వయస్సులో పిల్లను పనిలో పెట్టుకోవడంమూలంగా వారు జీవితంలో వెనకబడి పోతారనీ వారన్నారు సర్పంచ్ కే రాజు మాట్లాడుతూగ్రామస్తులము కలసి మెలసి ఉంటామనీ ఎన్నికల అప్పుడే పార్టీలు కాని అందరం కలసి జీవించడం ఎప్పటికనీ ఆయన అన్నారు జిపి ఆర్‌ఓ అనీల్‌కుమార్ మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండ కుండా అడపిల్లకు పెండ్లిళ్ళు చేయకూడదనీఆయన అన్నారు.లేబర్ చట్టం పై అందరు అవగహన కలిగి ఉండాలనీ వారన్నారుఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శీ సుజాత ఉపసర్పంచ్ సురేశ్‌లు గ్రామస్తులు పాల్గోన్నారు.

## రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : వికారాబాద్ ఎఎంసి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః వికారాబాద్ మార్కెట్ కమిటీ మొదటి పాలకవర్గ సమావేశం చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మరియు పాలక మండలి డైరెక్టర్లు ఇచ్చిన సూచనలు సలహా మేరకు ముందుకెళ్తామని సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించి అధికారులకు సూచనలు ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ రైతు బజారును అభివృద్ధి చేస్తామని కూరగాయలు విక్రయించడానికి రైతు కార్డు లను అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లామని త్వరలో అన్నీ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. అదే విదంగా కమిటీ సభ్యులతో మరియు అధికారులతో కలిసి రైతు బజారును సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరించే దిశగా తమ కార్యచరణ ఉంటుందని వికారాబాద్ మార్కెట్ ను స్పీకర్ గారి సహకారంతో అన్ని అభివృద్ధి పనుల విషయాల్లో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం డైరెక్టర్ లు అర్చన, పాపిరెడ్డి, విజేందర్ రెడ్డి, రమేష్ నాయక్, సురేష్, రాజు నాయక్, ప్రభాకర్, రంగారెడ్డి, నాగిరెడ్డి, పాండురంగ రెడ్డి, బీమయ్య ముదిరాజ్, నర్సిములు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# మోమిన్‌పేట్‌లో స్క్రీనింగ్ టెస్ట్‌లు



వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః మోమిన్ పేట్ కొత్త బస్టాండ్ ఆవరణలో హేప్పటిటిస్ మరియు హెచ్ఐవి టెస్టులు వికారాబాద్ జిల్లా వైద్య అధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ యాదవ్ మరియు డిపిఎం డానియల్ ఆదేశానుసారం దివ్య దిశ ప్రోగ్రాం మేనేజర్ రామేశ్వర్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ స్క్రీనింగ్ టెస్టులు చేశారు. ఈ సందర్భంగా దివ్య దిశ ప్రోగ్రాం మేనేజర్ రామేశ్వర్ మాట్లాడుతూ... ప్రజలు రోగాల బారి నుండి బయటపడి వారి ఆరోగ్యాలను కాపాడుకోవడానికి అవగాహనతో పాటు స్క్రీనింగ్ టెస్ట్ లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు అప్రమత్తమై ప్రతి వ్యక్తి తన బాధ్యతగా ప్రభుత్వం నిర్వహిస్తున్న టెస్టులను చేసుకుని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ప్రభుత్వం హెచ్ఐవి సోకిన వారికి ప్రత్యేకమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్య దిశ జిఎన్ఎ మ్ సురేఖ ఔట్రీచ్ వర్కర్లు సక్కమ్మ ,స్వర్ణలత, పూలమ్మ మరియు పిఈ లు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులప్రత్యేక పూజలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో వెలిసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారం ప్రవేశ దర్శనం కల్పించారు. పూజలలో ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుద్దు కృష్ణ యాదవ్, నాయకులు కండే భాస్కర్, రవి రాథోడ్, భక్తులు పాల్గొన్నారు.



# కైలాస్‌పురిలో 10వ రోజుకు చేరిన పత్రీజీ ధ్యాన మహాయాగం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామసమీపంలోని కైలాస్‌పురి మహేశ్వర మహాపిరమిడ్‌లో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగం 10వ రోజుకు చేరింది. ప్రతియేటా వైభవంగా నిర్వహించే ధ్యాన సంబురాల్లో భాగంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కార్పొలు విజయభాస్కర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధ్యాన మహాయాగానికి దేశంలోని వివిధ ప్రాంతాల ధ్యానులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వక్తల ఆధ్యాత్మిక సందేశాలు, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ధ్యానమహాయాగంలో భాగంగా జ్ఞాన సభ - అంశం- మరణానంతర జీవితం అనే అంశంపై మంగళవారం నిర్వహించిన జ్ఞానసభ లో మరణానంతర జీవితం అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ధ్యానజగత్ ఎడిటర్ వాణి, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు ద్వారకానాథ్, రామరాజు మహంతి, రత్నకూమారి, కిరణ్ అనుమోలు శెట్టి, గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ద్వారకానాథ్ మాట్లాడుతూ ఆత్మకు చావులేదని, మన కర్మలను చేసేందుకే భూమిపైకి వచ్చామని తెలిపారు. మాస్టర్ రాజకుమారి మాట్లాడుతూ జీవితం ఎంత మధురమో, మృత్యువు గురించిన జ్ఞానం తెలిసినవారికి మృత్యువు కూడ మధురమే అన్నారు. మన శరీరానికి మాత్రమే మృత్యువు ఉందని, ఆత్మకు లేదని స్పష్టం చేసారు. మాస్టర్ కిరణ్ అనుమోలు శెట్టి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మరణం అంచువరకు వెళ్లి తిరిగి బతికిన వారి ఉదంతాలు పాశ్యాత్య దేశాల్లో చోటుచేసుకున్నాయని చెప్పారు. మరణం తర్వాత ఏమి జరిగిందనేది వారు వివరించిడం జరిగిందన్నారు. మరణానంతర జీవితం ఉందనేది సైంటిఫిక్ గా కూడా నిర్ధారణ అయ్యిందని వివరించారు. మాస్టర్ రామరాజు మహంతి మాట్లాడుతూ ధ్యాన సాధనలో జన్మల పరంపరలు తెలుస్తాయని తెలిపారు. ఇక్కడ మనం పొందే సంతోషాలు, బాధలు ఏవైనా ఇక్కడే సరిచేసుకోవాలని, లేదంటే మరణం తర్వాత పరలోకానికి వెళ్లి మరి తిరిగిరావడం జరుగుతుందని చెప్పారు. మనం భూమిపైకి ఎందుకొచ్చామో ఆ లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు, వివిధ ప్రాంతాల ధ్యానులు, సందర్శకులు పాల్గొన్నారు.




## కమ్యూనిటీ హల్ నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః మణికొండ డివిజన్‌లోని శివపురి కాలనీలో కమ్యూనిటి హాల్ నిర్మాణానికి స్థలాన్ని సర్వే చేసి మంజూరు చేయాలని గండిపేట ఎమ్.ఆర్.ఓ కి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి నాయకులతో కలిసి అనుమతి నిమిత్తం 2025లో ఇచ్చిన పేపర్‌ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివపురి కాలనీ అధ్యక్షులు దేవేందర్, మధువోర్స్ రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, సి. బీరప్ప, బి. శివకుమార్, కిషోర్, సతీష్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగ్ సర్కిల్ డిసిని కలిసిన పలువురు నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః జిహెచ్ఎమ్‌సి నార్సింగి సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా భాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్‌రెడ్డిని మణికొండ సర్కిల్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నరేందర్ రెడ్డి, కొకాపేట అధ్యక్షులు నాగేష్, భిక్షపతియాదవ్, బి.రవికాంత్‌రెడ్డి, వినోద్, శ్రీకాంత్‌స్వామి, సి.బీరప్ప, జై.సిద్దప్ప, హంసరాజ్, మదువోర్స్, ఆనంద్‌రావు, రంగబాబు, కృష్ణస్వామి, రంగబాబు, వేణు, వందనా, నగేష్, సి.హెచ్. ఇందిరా, అప్పల అనిత, జై.లక్ష్మి శివపురి కాలనీ అధ్యక్షులు దేవేందర్, రవి, సాగర్, సతీష్, బాలరాజు, బాలక్రిష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి





కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 30): కొందుర్గు మండలంలో మంగళవారం భక్తి, శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలను తెల్లవారుజాముననే ప్రారంభించారు. దీంతో దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజాలు, అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయంలో దేవాలయ కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. గ్రామంలోని పుర వీధుల గుండా స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో భజనలతో భక్తులు భక్తి పారవశ్యలో మునిగారు. భజన గేయాలు భక్తులను ఆకట్టుకున్నాయి. స్వామి వారి ఉరేగింపు అనంతరం దేవాలయానికి స్వామి వారిని తీసుకోచ్చాక, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మండల పరిధిలోని చింతల్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కొందుర్గు సర్పంచ్ చౌడపురం ప్రభాకర్, ఉప సర్పంచ్ సి చంద్రశేఖర్, వివిధ పార్టీల నాయకులు రాజేష్ పటేల్, కావలి యాదయ్య, కొమరబండ శ్రీశైలం, కందుకంల రాములు గౌడ్, కావలి శ్రీనివాస్, జిబి కృష్ణ, సి లింగం, జి నరేందర్, ఈ లింగం, జె బాల్‌రాజ్, టి సుధాకర్, సి వేణుగోపాల్, ఎస్ ప్రవీణ్, సి అమరలింగం, కావలి శరత్‌కుమార్, ఈసరి సత్యనారాయణ, మధు, బోయ నర్సింలు, కావలి ప్రవీణ్, జి నరేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



## ప్రజా సేవలో సర్పంచ్ పదవికి వన్నె తేవాలి

- తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు
- మండల విద్యుత్ ఏఈ బాజీసింగ్





మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : ప్రజా సేవలో ప్రజల మన్ననలు పొందుతూ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పదవికి వన్నె తేవాలని తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు, విద్యుత్ ఏఈ బాజీసింగ్ సూచించారు. మంగళవారం తాళ్లపల్లి గూడ సర్పంచ్ జోగు శంకరయ్య, ఉపసర్పంచ్ రాజేష్ , వార్డు సభ్యులు, గ్రామస్థులతో కలిసి తహసీల్దార్, విద్యుత్ ఏఈ ని మర్యాధపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవులు శాశ్వతం కాదని, మంచి తనంతో ప్రజలందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్దికి పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాక జంగయ్య, పొలమోని మల్లేష్, పొలమోని వరలక్ష్మి నర్సింహ, గ్రామస్థులు పొలమోని భిక్షపతి, బోయిని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30 ) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ లలోని బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ పటోళ్ల కార్తిక్ రెడ్డి, రావుల కోల నాగరాజ్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగిర్ సర్కిల్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ పాలనకు చరమగీతం పారడానికి బిఆర్ఎస్ పార్టీ రోజురోజుకీ బలపడుతుందని అన్నారు. మధ్యకాలంలో బండ్లగూడ జాగిర్ సర్కిల్లోని చాలామంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారని వెల్లడించారు . రానున్న రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు. నాగరాజ్, ధార యాదగిరి,రామ్మూర్తి, రఘు,పరుశురాం, నరసింహ, బాలు తిరుపతి, మల్లేష్, రోహిత్ లు. ఈ కార్యక్రమంలో రాముడు యాదవ్, గంగాని రవికుమార్, శాంతి భాయ్, శామ్యూల్, సుధాకర్ గౌడ్, ఉదయ్ గౌడ్, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి...

▸▸ ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు ▸▸ స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్





తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(డిసెంబర్ 30) :ముక్కోటి ఏకాదశి సందర్భంగా తాండూర్ మండలం దస్తగిరి పేట లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానీ లో భక్తులతో కిటకిటలాడాయి. ప్రధానంగా తాండూరు మండలం చంద్రగిరి (దస్తగిరి పేట)లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనం చేసుకునేందుకు వేకువ జాము నుండే భక్తులు భారీగా తరలివచ్చారు. గోవింద నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మరోవైపు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు క్యూలైన్ భారీకేడ్లు ,త్రాగునీరు తదితర ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.దీంతో రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా వాహనాలను ఎక్కడికక్కడే ఆపివేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బాలాజీ నర్సింగ్ హోమ్ డాక్టర్ సంపత్ కుమార్ దస్తగిరి పేట్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీదేవి భూదేవి దర్శించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... తాండూరు నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఆ భగవంతుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని వేడుకొన్నారు. అదేవి, దంగా తాండూరు మాజీ ఎంపీపీ అనిత రవి గౌడ్, మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్, కుటుంబ సమేతంగా ముక్కోటి ఏకాదశి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ మొక్కులు తీర్చుకున్నారు.



## తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న "పట్నం" ఫ్యామిలీ

▸▸ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వారిచెంతకు వెళ్లిన పట్నం కుటుంబం

▸▸ అంతా మంచి జర గాలని కోరుకున్న పట్నం



తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,తన సతీమణీ ఐన వికారాబాద్ జిల్లా జడ్పీ మాజీ చెర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు మంగళవారం నాడు తిరుమల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకొని వారు ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి తన ఫ్యామిలీ తో పాటు వియ్యంకుడైన రమణ రెడ్డి తదితరులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. తెలంగాణ ప్రాంతం ప్రజలు ముఖ్యంగా ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా తాండూరు ప్రాంతం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని మహేందర్ రెడ్డి కోరుకున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పట్లోళ్ల ఫ్యామిలీ

★ప్రజల అందరికీ మంచి జరుగాలని కోరుకున్న నర్సిములు



తాండూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ఃతాండూరు పట్టణానికి చెందిన సీనియర్ బీ ఆర్ ఎస్ పార్టీ నేత ఐన సాయి పూర్ కు చెందిన పట్లోళ్ల నర్సిములు, ఆయన సతీమణు లైన మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ దీప నర్సిములు, మాజీ కౌన్సిలర్ సావిత్రమ్మ తో పాటు వారి కుటుంబ సభ్యులు మంగళవారం నాడు తాండూరు పట్టణ సమీపంలో ని దస్తగిరిపేట్ లో గల శ్రీ వెంకటేశ్వర్లస్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వారు శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి వారి చెంతకుచేరుకొని స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు ప్రతి ఒక్కరికి మంచి జరుగాలి అని కోరుకున్నారు.

# వైకుంఠ ద్వార దర్శనంతో భక్తులకు మోక్ష మార్గం

★చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో అపూర్వ ఆధ్యాత్మిక వైభవం







కీసర,మేజర్ న్యూస్(డిసెంబర్,30):వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం భక్తిశ్రద్ధలతో కిటకిటలాడింది. ఉదయం పంచామృత నవకలశాభిషేకం, అనంతరం స్వామివారికి తులసి లక్ష పుష్పార్చన, సప్త హారతులు అత్యంత వైభవంగా నిర్వహించారు.మంగళవారం రోజు ఆలయ ప్రాంగణమంతా హరినామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పెషల్ సీఎస్ నవీన్ మిట్టల్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఫౌండర్ – చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి, స్వామివారికి పుష్పార్చన నిర్వహింపజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటంతో ఘన ఆశీర్వచనం అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సప్త ద్వారాల ద్వారా స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ప్రతి భక్తుడికి స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసి అందజేసింది.ఈ మహోత్సవాన్ని శాంతియుతంగా, సజావుగా నిర్వహించడంలో సహకరించిన పోలీస్ – ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, వాలంటరీ సేవకులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సహకారంతో వైకుంఠ ఏకాదశి మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసిందని పేర్కొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి యంనంపేట్ రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు...

★వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని యంనంపేట్ శ్రీశ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మంగళవారం జరిగిన ఈ మహాపర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ స్వామివార్లను వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. సర్వ దర్శనం, ప్రత్యేక దర్శనాల ద్వారా భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. అయితే భక్తుల రద్దీకి తగిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కొందరు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ నర్రి మంజుల శ్రీశైలం, డైరెక్టర్లు నల్లరాళ్ల శ్రీలత సత్యనారాయణ రెడ్డి, పత్తెపు పోశెట్టి, పొలగోని శ్రీకాంత్ గౌడ్, నానావత్ నాగార్జున నాయక్, ఈఓ భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, నాయకులు కె. వినోద్, బొక్క సంజీవరెడ్డి, సగ్గు శ్రీనివాస్, భాషగోని దర్శన్ యాదవ్, నర్రి కాశయ్య, మీసాల శ్రీరాములు, పొలగోని శ్రావణ్ కుమార్ గౌడ్, పొలగోని శివకుమార్ గౌడ్, పొలగోని ప్రభాకర్ గౌడ్, పొలగోని లక్ష్మణ్ గౌడ్, పొలగోని రాజేష్ గౌడ్, పత్తెపు రంజిత్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు షాక్ బిఆర్ఎస్ లో పలువురు నాయకులు చేరిక....

★కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 30): పూడూర్ మండల పరిధిలోని కేరవెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీ బాబా కాంగ్రెస్ ను వీడి తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ జెండా ఎగర వేశారు.అనంతరం పరిగి వరకు ర్యాలీగా వెళ్లి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాసంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్,మాజీ సర్పంచులు బుచ్చన్న,గోపాల్,నాయకులు ఆదిల్ అహమ్మద్,భాస్కర్ రెడ్డి, వెంకటయ్య,నీరటి నర్సింలు, లక్కం సత్యనారాయణ, వెంకటేష్,ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):వైకుంఠ ఏకాదశి సందర్భంగా మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన మామిడిపల్లి బిజెపి 11వ వార్డ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పేరమొని నరేష్ యాదవ్.

## ఆటోలో పోగొట్టుకున్న బంగారం, నగదు రికవరీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):ఆటోలో పోగొట్టుకున్న తులం బంగారం, పదివేల నగదును పోలీసులు రికవరీ చేశారు. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ దయాకర్ తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం పహాడీ షరీఫ్ ప్రాంతానికి చెందిన అఫీజుద్దీన్ భార్య షబానా భాను ఈనెల 30న సాయంత్రం 4 గంటలకు కిషన్ బాగ్ వద్ద ఒక ప్యాసింజర్ ఆటో ఎక్కి పహాడీ షరీఫ్ గ్రామంలో దిగి తన ఇంటికి వెళ్ళింది. అనంతరం తన హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న తులం బంగారు ఆభరణాలు, పదివేల నగదును ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి వెంటనే పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై పహాడీ షరీఫ్ పోలీసులు ఆటోను, డ్రైవర్ ను గుర్తించి బంగారం, నగదును షబానా భానుకు అప్పగించారు. రికవరీ చేసేందుకు పోలీసులకు సహకరించిన ఎండి ఆమేర్ హుస్సేన్ అనే ఆటో డ్రైవర్ ను పహాడీ షరీఫ్ పోలీసులు అభినందించారు.

# పేదల ఆరోగ్యం.. ఆనందమే ఐక్యతా ఫౌండేషన్ లక్ష్యం

**▶▶ పేదల అభ్యున్నతి, ఆరోగ్యం, ఆనందం కొరకు ఐక్యతా ఫౌండేషన్ సేవలు నిరంతరంగా కొనసాగుతాయి ▶▶ 10రోజులుగా నిర్వహించిన శిబిరానికి 5500 మంది హాజరుకాగా 3800 మందికి ఉచితంగా కంటిపరీక్షలు, 2600 మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ, 143 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు ▶▶ ఆపరేషన్లు చేయించుకున్నవారికి చెకప్‌కు వీలుగా జనవరి 27న మాడ్గులలో ఒక్కరోజు క్యాంపు ఏర్పాటుచేస్తాం : ఉచిత కంటివైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేష్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్రనేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): పేదల అభ్యున్నతి, ఆరోగ్యం, ఆనందమే ఐక్యతా ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి సంకల్పంతో 2013లో ఏర్పాటుచేసిన ఐక్యతా ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు పేరొందిన కంపెనీలతో మెగా జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉపాధి చూపడం జరిగిందని, అంతేగాకుండ నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల గ్రామాలు, తాండాలు మొదలు పట్టణ కేంద్రాల్లో దేవాలయాల పునఃనిర్మాణాలు, మరమ్మత్తులకు తోడ్పాటునిచ్చినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో గత 10రోజులుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు, సుంకిరెడ్డి తండ్రి సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, తల్లి సుభాషిణిలతో కలిసి ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హాజరై కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న పేదలతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వృధాప్యంతో పాటు ఆర్థిక ఇబ్బందుల మూలంగా కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న పేదల కొరకు ఇప్పటికే ఐక్యతా ఆరోగ్య భరోసా ద్వారా కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు లో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వేలాది మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. ఐక్యతా ఫౌండేషన్ ద్వారా 4వ క్యాంపును మాడ్గులలో నిర్వహించగా ఈ శిబిరానికి 5500 మంది హాజరుకాగా 3800 మందికి ఉచితంగా కంటిపరీక్షలు, 2600 మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ, 143 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసినట్లు వివరించారు. అదేవిధంగా నియోజవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 568 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేశామని, 10వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల, పంపిణీ చేశామని తెలిపారు. ఈ శిబిరంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారి ప్రయోజనార్థం జనవరి 27న మాడ్గులలో ఒక్కరోజు క్యాంపును ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అంతేగాకుండ రాబోవు మే , జూన్, జూలై నెలల్లో సమయం నిర్ణయించి తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. జనవరి 24న మాడ్గుల మండలం ఆర్కపల్లిలో సమీప గ్రామమైన నర్సంపల్లికి చెందిన బాల్‌రెడ్డి సహకారంతో శంకరా నేత్రాలయ వారిచే కూడ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తారని సుంకిరెడ్డి వివరించారు. మాడ్గులలో పేదల కంటి చూపు సమస్యల దూరానికి ఏర్పాటుచేసిన శిబిరాన్ని సందర్శించిన అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, మండల తహసీల్దార్ వినయ్‌సాగర్, ఎంపిడిఓ విజయలక్ష్మిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఐక్యతా ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని సొంత ప్రాంత పేదల కొరకు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి తల్లిదండ్రులుగా గర్వపడుతున్నామన్నారు. అదేవిధంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న అప్పారెడ్డిపల్లికి చెందిన బన్నె యాదయ్య మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సేవలను పేదలు ఎన్నటికి మరువలేరని, నియోజకవర్గంలో అనేకమంది కోటీశ్వరులైన నాయకులున్నా గాని సుంకిరెడ్డి లాగా నిస్వార్ధంగా పేదల కొరకు పనిచేసేవారు లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ వైద్యులు డాక్టర్ ఆర్తీ రాజ్‌కుమార్, డాక్టర్ రాజీవ్ కుమార్, ఇంచార్జ్ భానుప్రకాష్ రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు జైపాల్‌రెడ్డి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, రచ్చ శ్రీరాములు, శ్రీపతి, సుధాకర్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోక్షమార్గం... వైకుంఠ దర్శనం

**★మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం**







జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం వైకుంఠ శోభను సంతరించుకుంది. వైకుంఠాన్ని మైమరిపించేలా సర్వాంగ సుందరంగా ఆలయాన్ని అలంకరించారు. వైకుంఠ ఏకాదశి వేల మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం దేదీప్యమానంగా ప్రకాశిస్తుంది. సనోమవారం అర్ధరాత్రి దాటాక వైకుంఠనాదుడి దర్శనానికి ఆలయ ద్వారాలు తెరిచారు. మంగళవారం తెల్లవారుజామున వైకుంఠ వాసుని ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు ఉదయం నుండే పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ సమీపంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి నగర శివారు ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 6గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, డైరెక్టర్లు చీమల దారి చెన్నయ్య, గౌండ్యాల శేఖర్, ఎలగపల్లి అనిత, కానుగల భాస్కర్, గుర్జని రాధిక, ఉండేకారి సుధీర్ కుమార్, నాయకులు లాల్ సతీష్ గౌడ్, విజయ్ గౌడ్, నందీశ్వర్, ఆలయ మాజీ చైర్మన్ గోపాల్ యాదవ్, దాతలు ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల వాసు దేవా రెడ్డి, దామోదర్ సచిన్ సోనీ, మామిడిపల్లి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటిన అత్తాపూర్ శాఖ విద్యార్థులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు శ్రీ చైతన్య జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి తమ సత్తాని చాటారు. ఈనెల డిసెంబర్ 29 వ తేదీన అమీర్ పేట్ లో నిర్వహించిన శ్రీ చైతన్య విద్యాసంస్థల డాక్టర్ బి.ఎస్.రావు స్మారక జోనల్ క్రీడా పోటీల్లో 12 పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొని కోకో,వాలీబాల్, త్రో బాల్,షార్ట్ పుట్ లాంటి వివిధ క్రీడలను ఆడారు . ఈ పోటీల్లో అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి పథకాలను సాధించారు అని అత్తాపూర్ శాఖ ప్రధాన ఉపాధ్యాయురాలు వింధ్య వెల్లడించారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిత, ఏజీఎం శివరామకృష్ణ, రీజినల్ ఇంచార్జ్ శ్రీకాంత్, జోనల్ ఇన్చార్జులు, ఆల్ ఇండియా స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్స్, ప్రధాన ఉపాధ్యాయులు, డిన్ లు, అత్తాపూర్ శాఖ ప్రధాన ఉపాధ్యాయురాలు వింధ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ దర్శనం చేసుకున్న బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30 ) వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా గండిపేట్ మండలంలోని వైష్ణవ దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజాము నుండి దేవాలయాల వద్ద వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం క్యూ లైన్ లో గంటలకు నిలబడి వైకుంఠ ద్వారం నుండి స్వామిని దర్శనం చేసుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా లంగర్ హౌస్ సంఘం దేవాలయంలో బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమారులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మేడ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు

### గొర్రెలకు, మేకలకు వేయాలి : మండల పశువైద్యాధికారి దీప్తి



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని పశుసంవర్ధక శాఖ అధికారి దీప్తి సూచించారు మంగళవారం కందుకూరు మండలం అన్నోజిగూడ, పులిమామిడి, రాచులూరు, తిమ్మాపురం, దాసర్ల పల్లి, కటిక పల్లి, సరస్వతి గూడ, ఊట్లపల్లి గ్రామాలలో మంగళవారం పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మేకలు ,గొర్రెలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి దీప్తి మాట్లాడుతూ... గొర్రెల మేకల పెంపకం దారులు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చి మందును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు సుమలత కృష్ణ, ఎంబడి రమేష్, కంబాలపల్లి గిరిజా విష్ణువర్ధన్ రెడ్డి, సూర్య నాయక్, బాల్ రాజ్, వివిధ గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరిహద్దు నేరాల నియంత్రణకు కలిసి పనిచేద్దాం...

## అంతరాష్ట్ర నేరస్తుల సమాచారాన్ని పరస్పరం ఇచ్చి పుచ్చుకోవాలి

▶▶ సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు ▶▶ కలబురిగి ఎస్పీ శ్రీనివాస్,తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్యలు వెల్లడి ▶▶ తెలంగాణ, కర్ణాటక పోలీసు అధికారుల సమీక్షా సమావేశం





తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):సరిహద్దులో నేరాలు నివారించేందుకు కర్ణాటక, తెలంగాణకు చెందిన పోలీసులు వన్ ఇండియా,వన్ పోలీసు అనే విధంగా పని చేయాలని కలబురిగి ఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య తెలిపారు. మంగళవారం కర్ణాటకలోని కలబురిగి జిల్లా చించొల్లి తాలూకా కేంద్రంలో చిట్టి నాడు సిమెంట్ ఫ్యాక్టరీలో రెండు రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు సరిహద్దు నేరాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో నేరాలు నివారించేందుకు రెండు రాష్ట్రాలకు చెందిన పోలీసులు సమన్వయంతో పని చేయాలన్నారు. అంతరాష్ట్ర నేరాస్తుల సమాచారం, పరస్పర సహకారం చేసుకొని నేరాలు నివారించేందుకు కృషి చేయాలన్నారు.సరిహద్దులు అనేది పాలనా సౌలభ్యం కోరకు ఏర్పాటు చేశారని, పోలీసులకు వన్ ఇండియా వన్ పోలీసు లాగా కలసి పని చేయాలన్నారు. నేరస్తులు ఏ ప్రాంతానికి చెందిన వారైనా సమాచారం అందించుకోవాలన్నారు. నేరస్తులకు ఈ ప్రాంతం అనేది ఉండదని, వారు ఎక్కడైనా నేరాలు చేసే అవకాశం ఉందన్నారు. నేరాలు మా ప్రాంతంలో చేయడం లేదని, ఎప్పుడూ భావించారదని, ఎక్కడ నేరం చేసినా సమాచారం తెలుసుకొని నేరాస్తులను అదుపులోకి తీసుకోవాలన్నారు.రెండు రాష్ట్రాలకు చెందిన పోలీసులు సమన్వయంతో పని చేస్తే ఎక్కువ సంఖ్యలో నేరస్తులను అదుపులోకి తీసుకోనే అవకాశం ఉందన్నారు. మిస్సింగ్ అయిన కేసులు,గుర్తు తెలియని డెడ్ బాడిల సమాచారం, మాదకద్రవ్యాల విక్రయదారుల సమాచారం ఇప్పటికప్పుడు పరస్పరంగా తెలుసుకొని నేరాలు అదుపు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎస్సై సత్యనారాయణ రాజు, కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్ , కర్ణాటక పోలీసులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లి సర్పంచ్‌కు భిఆర్‌యస్ మండల పార్టీ ఘనంగా సన్మానం



మర్పల్లి మేజర్న్యూస్ (డిసెంబర్ 30)మర్పల్లి మండలంలోని తుమ్మల పల్లిగ్రామ సర్పంచ్ తెలంగాణ ఉద్మనాయకుడు కర్నే రాజు సర్పంచ్‌గా గెలుపొందడం పై పట్లూర్ గ్రామ సర్పసంచ్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇందిర అశోక్‌లు ఘనంగాసన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభి వృద్ధికి కృషిచేయాలనీ ఆయన అన్నారు.తమ్మల పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనీ,ప్రభూత్వ పథకాలు ఏమి వచ్చిన నిజమైనా అర్హులకుఅందివ్వాలనీ ఆయన సూచించారు.గ్రామసర్పంచ్ అటే గ్రామానికి ప్రథమ పౌరుడనీ ఆయన సక్రమంగా ఉంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయనీ ఆయన అన్నారు ఉయువతకురాజకీయాలలో చోటివ్వాలనీ యువకులు చదువుకున్న వారు రాజకీయాలకు రావాలనీ అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనీ ఆయన అన్నారుబిఆర్‌యస్‌నాయకులురవిషఫి,సునీల్,రమేశ్,సుభాష్అర్షద్‌నరిసంలు,వినోద్,రాచిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రైతుల సౌలభ్యం కోసం కుల్కచర్ల మార్కెట్ యార్డులో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు......

### ★పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):రైతుల సౌలభ్యం కోసం తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మార్కెట్ యార్డులో రూ.5లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కెట్‌కు వచ్చే రైతులు, కార్మికులకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉండటంతో ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ చైర్మన్ మహిపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకం మొగులయ్య, చౌడపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, పిరంపల్లి సర్పంచ్ వెంకటయ్య, రాంరెడ్డి పల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్, ఘనపూర్ సర్పంచ్ రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, రాంచందర్ నాయక్, ఘనపూర్ బచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య, నాయకులు గోవర్ధన్ రెడ్డి, కృష్ణయ్య, మోత్కూరు వెంకటేష్, కొమ్ము శ్రీనివాస్, భాను తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి యోగా పోటీలో ప్రతిభ చాటిన మండల వాసి...



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ బాపట్లలో జరిగిన నేషనల్ యోగ ఛాంపియన్ షిప్ జాతీయస్థాయి పోటీలలో కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన తుప్పుడు భీమయ్య తెలంగాణ రాష్ట్ర తరపున యోగా పోటీలో పాల్గొని ఆల్ ఇండియా స్థాయిలో 6వ ర్యాంకు సాధించడం జరిగింది. మారుమూల ప్రాంతం నుండి జాతీయ స్థాయి యోగ పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భీమయ్యను మండల ప్రజలు అభినందించారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి...

### ★కేంద్ర ప్రభుత్వం జీపీ నిధులు విడుదల చేయాలి : సర్పంచ్ యాదవ రెడ్డి



పూడూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ యాదవ రెడ్డి తెలిపారు.మంగళవారం మండల పరిధిలోని అంగడి చిట్టంపల్లి గ్రామంలో నీటి సరఫరా పైప్ లైన్ పనులు దగ్గరుండి చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చొరవ తీసుకుంటామన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తారని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి...



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని లాల్ సింగ్ తండాకు చెందిన గొల్ల పద్మమ్మ(32) సోమవారం కుల్కచర్ల నుండి లాల్ సింగ్ తండాకు బంధువైన గొల్ల గోపాల్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో లాల్ సింగ్ తండా సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గొల్ల పద్మమ్మకు తలకు, ముఖానికి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలైన పద్మమ్మను చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలి భర్త గొల్ల నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిఆర్టియుటీఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...

### ★కీసర మండల శాఖ క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ జమదగ్ని




కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 30):పిఆర్టియుటీఎస్ కీసర మండల శాఖ 2026 నూతన క్యాలెండర్ ను ఎం.ఈ. ఓ జమదగ్ని ఆవిష్కరించారు.మంగళవారం మండల వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమం ఉదేశించి ఎంఈఓ జమదగ్ని మాట్లాడుతూ పిఆర్టియు టీఎస్ సంఘం ఉపాద్యాయుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కీసర మండల ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎంఇఓగా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కీసర మండలాన్ని జిల్లాలో ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాద్యాయులపైన సంఘాల పైన ఉందన్నారు. కార్యక్రమంలో పిఆర్టియుటీఎస్ సంఘ అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, వేదవతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జనార్ధన్, మండల బాధ్యులు సి హెచ్ శ్రీనివాస్, వెంకటరమణ రెడ్డి, సుధాకర్, శశిరేఖ, జ్యోత్స్న, కొండల్, వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం

### ఆర్బిఎల్ ఎండి బుయ్యాని సరళ శ్రీనివాస్ రెడ్డి

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని ఆర్బిఎల్ ఎండి బుయ్యాని సరళ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మందడి గోపాల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని విషయం తెలుసుకున్న ఆమె బాధిత కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పేద కుటుంబాలని ఆదుకునేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.

- సంక్షేమం... ఉద్దెమర్రిలో ఘనంగా వైకుంఠ ఏకాదశి
- ప్రత్యేక పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్



# ముక్కోటి కృపతో రాష్ట్రానికి శాంతి

శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 30): మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో ఉన్న శ్రీ విష్ణు శ్రీ శివాలయం (వెంకటేశ్వర స్వామి) అక్కన్న -మాదన్న దేవాలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పురాణాల ప్రకారం ఈ పవిత్ర దినాన మహావిష్ణువుకు ప్రీతికరమైన ఉత్తర ద్వారం ద్వారా దర్శనం మోక్షదాయకం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలు, జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ మహోత్సవంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆహ్వానం పలికి వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు చేయించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యాలు, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరితో పాటు ఆలయ ధర్మకర్తలు ఎంపీ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలికారు. కమిటీ పర్యవేక్షణలో సుప్రభాత సేవలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి,మూడు చింతల పల్లి బీజేపీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,గణేష్ తో పాటు ఉద్దెమర్రి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

- నూతన సంవత్సర వేడుకల్లో డీజేలకు అనుమతి లేదు
- జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు మరియు వాహన తనిఖీలు
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్30): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ఫామ్‌హౌస్‌లు, రిసార్టులు మరియు పర్యాటక ప్రాంతాల యజమానులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని మరియు ప్రభుత్వం సూచించిన సమయ పాలనను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో జిల్లాలో ఎక్కడా డీజే సిస్టమ్‌లకు అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆమె ప్రజలను హెచ్చరించారు. వేడుకల పేరుతో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ మద్యం సరఫరా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం సరఫరా చేస్తే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అతి ఉత్సాహంతో అర్ధరాత్రి వేళ ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళ్లడం, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం వంటి పనులు చేయవద్దని యువతను ఆమె కోరారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌ఓలు ప్రత్యేక బృందాలతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరియు విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. వేడుకల ముసుగులో ఎక్కడైనా ఈవ్ టీజింగ్ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, వీటిని షీ టీమ్ అధికారులు నిశితంగా గమనిస్తారని పేర్కొన్నారు.అదనంగా, వేడుకలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆమె వెల్లడించారు. వికారాబాద్ జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె పేర్కొన్నారు.

# తీవ్ర తలనొప్పిని నిర్లక్ష్యం చేయవద్దు

- బ్రెయిన్ అన్యూరిజంకు మెరుగైన సర్జరీ
- యశోదా ఆసుపత్రి న్యూరో సర్జన్ డా.జయనంద్ సుధీర్




సమావేశంలో మాట్లాడుతున్న న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్, వంశీరెడ్డి తదితరులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 30): తీవ్ర తలనొప్పిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని, సరైన సమయంలో సరైన చికిత్స తీసుకుంటే ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని మలక్ పేట యశోదా ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని దేవీ ప్రసాద్ కాన్ఫిరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో యశోదా ఆసుపత్రి వైద్యులు మాట్లాడారు. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాజిద్ అనే 49 ఏళ్ల వయసు గల వ్యక్తి డిసెంబరు 5న తలనొప్పితో బాధపడుతూ యధోదా ఆసుపత్రికి రావడం జరిగిందన్నారు. అతడిని పరిశీలించిన న్యూరో వైద్య బృందం అతని బ్రెయిన్‌లో నరాలు బెలూన్ మాదిరిగా పెరగడం గమనించారు. దీనిని బ్రెయిన్ అన్యూరిజంగా వైద్యులు గుర్తించారు. బ్రెయిన్ అన్యూరిజం పగిలినపుడు మెదడులో అకస్మాత్తుగా రక్తస్రావం జరుగుతుందని ఇది క్షణాల్లోనే స్ట్రోక్, శాశ్వత నరాల సంబందిత లోపాలు, కంటిచూపు కోల్పోవడం తో పాటు రోగి కోమాలోనికి వెల్లే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాదు ఒక్కోసారి క్షణాల్లోనో రోగి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యశోదా వైద్య బృందం కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో పగిలిన బ్రెయిన్ అన్యూరిజంతో బాధపడుతున్న సాజిద్‌కు ఓపెన్ బ్రెయిన్ సర్జరీ చేసిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ అతని ప్రాణాలు కాపాడారన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకుని నడుచుకుంటూ ఆసుపత్రి నుండి వెళ్లిపోయాడని తెలిపారు. ఇలాంటి బ్రె యిన్ అన్యూరిజం అనేది బిపి, పొగత్రాగేవారు, కొందరికి వంశపారపర్యంగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉందన్నారు. ప్రతి ఆరునెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అకస్మాత్తుగా ఇలాంటి వ్యాదుల బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉండదన్నారు. తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు అధికంగా నీరు తాగుతూ ఆలస్యం చేయకుండా గోల్డెన్ అవర్స్‌లో అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రికి చేరుకోవాలన్నారు.

యశోదా ఆసుపత్రిలో సకల సౌకర్యాలు..మలక్‌పేట యశోదా ఆసుపత్రిలో అత్యాదునిక న్యూరో చికిత్సకు అవసరమయ్యే సకల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని యశోదా ఆసుపత్రి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న వైద్యులు, అదునాతన శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా ఇలాంటి అరుదైన సర్జరీలు విజయవంతంగా చేయగలుగుతున్నామన్నారు. ఈ సమావేశంలో యశోదా ఆసుపత్ని న్యూరో సర్జన్ డాక్టర్ వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ విషెస్ తెలిపేందుకు వచ్చేవారు బోకేలు,శాలువలు తేవొద్దు

- నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిళ్లు,దుప్పట్లు తీసుకురండి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని ఆయన సూచించారు.మీరు తెచ్చిన వస్తువులు పేద విద్యార్థులకు ఉపయోగపడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగపడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## సమస్యలను తీర్చాలని డిప్యూటీ కమిషనర్‌ని కలిసిన నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): అభివృద్ధి పనులకు మద్దతు ఇచ్చి పలు సమస్యలు తీర్చాలని నార్సింగ్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిని పలువురు నాయకులు కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెక్నాంపూర్‌లోని దొమల సమస్యను పరిష్కరించాలని, నెక్నాంపూర్ చెరువు నుండి డ్రైనేజి మళ్లింపు పనులను ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా డి.సి. వెంటనే సూపరిడెంట్‌కి ఫోన్‌చేసి డ్రైనేజి మళ్లింపు పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, సినియర్ నాయకులు యాలల కిరణ్, ముత్యాలు, సావిత్రి, ఇందిరమ్మ, ప్రభావతి, శివగంగ, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, తాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

★ గుండ్లపోచంపల్లిలో ఘనంగా టి10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని సరస్వతి క్రికెట్ గ్రౌండ్‌లో టి10 క్రికెట్ టోర్నమెంట్‌ను గౌడవెల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... క్రీడలు యువతలో మానసిక ధైర్యం, ఆలోచనా శక్తిని పెంపొందించడంతో పాటు సమిష్టి తత్వం, మానసిక ఉల్లాసం, నాయకత్వ పటిమను మెరుగుపరుస్తాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు సామాజిక బాధ్యత భావన కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభంలో తొలి మ్యాచ్‌కు సురేందర్ ముదిరాజ్ టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో గుండ్లపోచంపల్లి సన్‌రైజర్స్ వర్సెస్ గుండ్లపోచంపల్లి టైటాన్స్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో గుండ్లపోచంపల్లి సన్‌రైజర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్. వినోద్ గౌడ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ టి10 టోర్నమెంట్ యువతకు ఉత్తమ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత...



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):సీఎం సహాయనిధి పథకం పేదలకు కొండంత అండగా నిలుస్తున్నదని మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. చౌదరిగూడ కు చెందిన మంద విజయ్ కుమార్ కు అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల సీఎంఆర్ఎఫ్ కు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ సూచన, సహకారంతో దరఖాస్తు చేసుకోగా రూ. 60 వేలు మంజూరవగా లబ్ధిదారుడికి తన నివాసంలో ఆ చెక్కును వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ ఉన్నారు.

# న్యాయ మౌలిక వసతుల విస్తరణకు మరో ముందడుగు

★ మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో మూడు కొత్త కోర్టు హాలుల ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 30): ఉప్పల్‌లోని మేడిపల్లి ప్రాంతంలో ఉన్న అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టులకు సంబంధించిన మూడు నూతన కోర్టు హాలులను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పాల్గొన్నారు. నూతన కోర్టు హాలుల ప్రారంభంతో న్యాయ వ్యవహారాల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ఇది దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా కేసుల పరిష్కారంలో వేగం పెరిగి, న్యాయ పరిపాలన మరింత బలోపేతం అవుతుందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. జిల్లా కోర్టుల పరిధిలో న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులోకి రావడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు





అమరేందర్ రెడ్డి, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఈ మూడు కొత్త కోర్టు హాలుల ప్రారంభం కీలక ఘట్టంగా నిలిచిందని న్యాయ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# 52 కిలోల గంజాయి స్వాధీనం...



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 52 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ పట్టణం నుంచి హైదరాబాద్‌కు మహీంద్ర బొలెరో కారు (ఏపీ 40 హెచ్‌ఎం 1835)లో గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో పోచారం ఐటీ కారిడార్ పోలీసులు యంనంపేట్ కిట్టిస్టీల్ వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీల్లో కారులో భారీగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట్‌కు చెందిన షేక్ పెర్వలీ (43), సఫిల్‌గూడకు చెందిన ధరావత్ సుభాష్ (25), మలక్‌పేట్‌కు చెందిన సిరిమల రవికుమార్ (21)లను అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు గంజాయి తరలించేందుకు ఉపయోగించిన మహీంద్ర బొలెరో కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రధానమంత్రి ఉచిత ఉజ్వల గ్యాస్ సిలిండర్లు పంపిణీ



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః దోమ మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన స్కీంకు సంబంధించి మంగళవారం నాడు ఉచితంగా సిలిండర్లు మంజూరు చేశారు. పథకాన్ని మండల పరిధిలోని పేద, మధ్యతరగతి కుటుంబాల వారు చక్కగా వినియోగించుకొని కట్టెల పొయ్యితో వచ్చే సమస్యలు తప్పించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకొని భావితరాన్ని బలోపేతం చేయాలని దోమ ఎచ్. పి. గ్యాస్ డీలర్ జి.విష్ణు వర్ధన్ రెడ్డి కోరారు.

## దోమ ఎస్సై వసంత్ జాదవ్‌కు శాలువాతో సన్మానం చేసిన గౌడుగోని పల్లి సర్పంచ్ గుజ్జ దశరథ్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః నూతనంగా ఎన్నికైన గౌడుగోని పల్లి సర్పంచ్ గుజ్జ దశరథ్ రెడ్డి మంగళవారం నాడు దోమ ఎస్ఐ వసంత్ జాదవ్ ను కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్నచేటి భీమయ్య, ఆత్మ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎల్కిచర్ల యాదయ్య, చెక్కలి ఎల్లప్ప, మాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

★ స్మైల్ స్వచ్ఛంద సంస్థ సేవాభావానికి ప్రశంసలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్మైల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ బట్టల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ – చైర్మన్ గౌరవ ప్రసాద్ పాల్గొని, పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ?విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి ఒక జత చొప్పున బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రవల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, దానగుణం కలవారే నిజమైన ధనవంతులని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వడానికి సమాజంలోని సంపన్నులు ముందుకు రావాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ,.. విద్యార్థులకు అందించిన యూనిఫామ్ బట్టలు వారికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, చదువుపై మరింత ఆసక్తి కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, స్మైల్ హోమ్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ ప్రసాద్, అనిల్ కుమార్, మేనేజర్ మోహన్, ప్రదీప్ సునావత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం

★ బెన్నూర్ సర్పంచ్ మంజుల ఉప సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామంలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. నాకు సర్పంచ్ గా బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని బెన్నూర్ గ్రామాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా కృషి చేయాలని మహిళా సంఘం సభ్యులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం బెన్నూర్ ఉపసర్పంచ్ రాఘవేందర్ రెడ్డి గ్రామస్తులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తులజభవాని ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే 'కొప్పుల మహేష్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ః దోమ మండలపరిధిలో ని బొంపల్లి పెద్ద, చిన్నతండా సర్పంచ్ గోపాల్ ఆహ్వానం మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తుల్జా భవాని ఉత్సవాల్లో పాల్గొనీ తండా వాసులతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి,సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులుకె.రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ రాములు, బొంపల్లి సర్పంచ్ పవన్ యాదవ్, బీఆరెస్ నాయకుల,సంగయ్య ఉప సర్పంచ్ లు యాసిన్,మాన్య నాయక్ వెంకటేష్, సంతోష్, తండా పెద్దలు బొంపల్లి ఇతర ముఖ్య నాయకులు తండా వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా, విష్ణు పారాయణం

ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 30) పట్టణంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం, పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అభయాంజనేయ భజన మండలి కార్యదర్శి దొంతు సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో భజన మండలి సభ్యులు బావండ్ల ఆంజనేయులు, సి శ్రీనివాస్ రెడ్డి, వర్కాల యాదిరెడ్డి, నరసింహారెడ్డి, కమ్మరి కృష్ణయ్య, దొంతు స్వయంప్రభ, కవిత, కమల, కళావతి, రేణుక, లక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ జడ్పిటిసి రూ. 10వేల ఆర్థిక సహాయం





కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): కడ్తాల్ మండలంలోని వివిధ తాండలకు చెందిన మృతుల కుటుంబాలకు కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా మండల పరిధిలోని గాన్గుమర్లతాండ గ్రామపంచాయతి పరిధిలోని కాన్గుబావితాండకు చెందిన విస్లావత్ ధౌరియానాయక్ అనారోగ్యంతో బాదపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ధౌరియానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ గ్రామానికి చెందిన మూడ లక్ష్మమ్మ మృతివార్త తెలుసుకున్న మాజీ జడ్‌పిటిసి మృతురాలి కుటుంబీకులను పరామర్శించి తన ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మూడ లక్ష్మమ్మ కుటుంబీకులకు మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయగా గాన్గుమర్లతాండ సర్పంచ్ సేవ్యానాయక్ ధౌరియానాయక్ కుటుంబీకులకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు పరామర్శించివారిలో డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కడ్తాల్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి రామకృష్ణ , బీసీ సంఘం మండల అధ్యక్షులు పిప్పల వెంకటేష్, ఉప సర్పంచ్ లక్పతి నాయక్, వార్డు సభ్యులు శ్రీనునాయక్, నాగార్జున, రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్, నాయకులు భీమన్, దేవు నాయక్, లక్ష్మణ్ నాయక్, నరేష్, జాన్యా, రవి, శ్రీను, సేవ్య, వెంకటేష్ , సైదులు, గణేష్, లక్ష్మయ్య, నర్సింగ్, సక్రు తదితరులు ఉన్నారు.

## అదనపు సొలిసిటర్ జనరల్‌కుబార్ అసోసియేషన్ సభ్యులసత్కారం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబరు 30)సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది, రాజ్యసభమాజీ సభ్యుడు, టీడీపీ నేత కనకమే డల రవీంద్ర కుమార్ ను మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అండే కార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అదనపు సొలిసిటర్ జనరల్ గా సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం రవీంద్ర కుమార్ ను నియమించడం శుభసూచకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు జమీల్ అహ్మద్, జగన్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, శిరీష్, విజయ్ కుమార్ గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు అర్థం నరసింహ, కండె సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# చంద్రాయన్‌పల్లిలో జీవాలకు నులిపురుగు నివారణ మందు పంపిణి

★పంచాయతి పాలకవర్గసభ్యులు, పశువైద్యులు, జెవిఓ, సిబ్బందితో కలిసి నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించిన సర్పంచ్ రాధరమేష్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఇర్విన్ పశువైద్యాధికారి డాక్టర్ శంకర్‌యాదవ్, జెవిఓ రాజరాములు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి హాజరై ఉపసర్పంచ్ జ్యోతిపాండు, వార్డుసభ్యులు, గ్రామనాయకులతో కలిసి జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుదూ గొర్రెలు, మేకల పెంపకందారులంతా రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందు పంపిణీని సద్వినీయోగం చేసుకొని తమ జీవాలను సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్, జెవివో బి.రాజరాములు, గోపాల మిత్రలు అంజయ్య, సొప్పరి రమేష్‌ముదిరాజ్, వెంకటయ్య,వార్డుసభ్యులు గడుసు అరుణ దాసు, శేఖర్ , మెండే సురేష్, ఎలసాని యాదిరెడ్డి, సాలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆమనగంటి రామ్‌రెడ్డి, కసిరెడ్డి కొండల్‌రెడ్డి, గడుసు తానయ్య (అక్తర్ ), బలరాం, బైకని శ్రీశైలం, ఎరుకలి ముత్తయ్య వెంకన్న, గోవింద, అల్లే పెద్దయ్య గొర్రెలు, మేకల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**సర్పంచ్ కొంతం సబితా యుగేందర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని సర్పంచ్ కొంతం సబితా యుగంధర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండలం బాచుపల్లిలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల నమ్మకాన్ని అమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి నరేష్, వార్డు సభ్యులు కృష్ణ, రాజు, అనిత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు లుషమ్మ, రామచంద్రారెడ్డి, అర్థం కృష్ణయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకల్లో రోగనిరోధకశక్తి పెంపుకు నట్టల నివారణ మందు తప్పనిసరి

★ఆర్కపల్లిలో పశువైద్యులు, పంచాయతి పాలకవర్గసభ్యులతో కలిసి జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించిన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): గొర్రెలు, మేకలకు అంటువ్యాధులు ధరిచేరకుండ వాటిలో రోగనిరోధకశక్తిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందును పంపిణి చేస్తున్నట్లు మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి తెలిపారు. జీవాల పెంపకందారులంతా ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈమేరకు ఆర్కపల్లి గ్రామంలో మంగళవారం పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతి పాలకవర్గసభ్యులు, జీవాల పెంపకందారులు, నాయకులతో కలిసి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యకమంలో 4వ వార్డుసభ్యులు జానీ, మాజీ వార్డుసభ్యులు జహంగీర్, జీవాల పెంపకందారులు బండ వెంకటేష్, బండ పుల్లయ్య, బండ రాజు, బండ దశరథ, బండ రాములు, మాడ్గుల పశువైద్య



కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి : షాబాద్ సి ఐ కాంత రెడ్డి




షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడంలో యువత బరితెగింపు చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని షాబాద్ సి ఐ కాంతారెడ్డి తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం రోడ్లపై డ్యాన్సులు చేయడం, మద్యం సేవించి న్యూసెన్స్ చేయడం వంటి చిల్లర వ్యవహారాలు చేయడం తగదన్నారు. డిసెంబర్ 31న రాత్రి కీలకమైన చోట్ల పికెట్లు ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిఘా పెడతామని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధుల్లో కేకులు కట్ చేయడం, డీజేలు పెట్టి హంగామా చేయరాదన్నారు. సైలెన్సర్ తీసి డ్రైవింగ్ చేసిన.. రాష్ డ్రైవింగ్ చేసిన ఆ బైక్లను సీజ్ చేస్తామన్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత రోడ్లపై తిరగకూడదని, ఎవరైనా పోలీస్ ఆంక్షలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. సౌండ్ పొల్యూషన్ ఏ విధంగా ఉన్న చర్యలు చేపడతామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ముద్విన్ కాంగ్రెస్ నాయకులకు సుంకిరెడ్డి అభినంధనలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): కడ్తాల్ మండలం ముద్విన్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు నల్లమాద సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలోఉపసర్పంచ్ వల్లబుదాసు నర్సింహ్మాగౌడ్,1వ వార్డుసభ్యులు ఈర్లపల్లి మల్లేష్, మాజీ వార్డుసభ్యులు శ్రీశైలంయాదవ్, కాంగ్రెస్ నాయకులు సురేష్ తదితరులు మంగళవారం ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల గురించి ఆయన సురేందర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపసర్పంచ్ వల్లబుదాసు నర్సింహ్మాగౌడ్‌ను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన పల్లె యాదమ్మ గతకొన్ని రోజుల కిందట అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆమెకు ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డిల ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆశ్రయించినట్లు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు బాధితురాలికి ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ప్రభుత్వం మంజూరుచేసిన 28వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం గ్రామ సర్పంచ్ నకిరెకంటి లక్ష్మ మ్మబుచ్చయ్య, ఉపసర్పంచ్ చింతపల్లి నాగమణినర్సింహ్మ, వార్డుసభ్యులు, నాయకులతో కలిసి బాధితురాలికి అందజేయడం జరిగిందని ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, నాయకులు మేకల ఈశ్వర్, పల్లె వెంకటేష్, పులి ఈదయ్య తదితరులు పాల్గొన్నారని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వివరించారు.

# శ్రీ శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సందడి

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30): జిల్లెలగూడ డివిషన్లో నున్న శ్రీశ్రీమత్స్యవతార వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సందడితో కిటకిటలాడింది. శ్రీ శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించిన చల్లా నరసింహ రెడ్డిముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లెలగూడ డివిజన్లోని అతి పురాతనమైన శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితులచే స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చల్లా కవిత బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం హనుమాన్ గుడి డైరెక్టర్ సంతోష్, వెంకటేష్ గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, పరుశరామ్, మురళీ గౌడ్, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. యువజన నాయకులు చల్లా విశాల్ రెడ్డి, చల్లా వినీత్ రెడ్డితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి దర్శనం వల్ల ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని నేతలు ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం జిల్లెలగూడ ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత బలపరిచిందని బాలయ్య కమిటీ తోపాటు పలువురు అన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేళ జిల్లెలగూడలో ఆధ్యాత్మిక వైభవం

### శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామికి ఘనంగా ప్రత్యేక పూజలు



బాలాపూర్, మేజర్ న్యూస్(డిసెంబర్ 30):జిల్లెలగూడ డివిజన్లోని అతి పురాతనమైన శ్రీ మత్స్యవతార వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని వైకుంఠ ద్వారం గుండా దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ పవిత్ర కార్యక్రమంలో శంషాబాద్ జీహెచ్ఎంసీ జోన్ బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి.ఎస్.వి.యన్. త్రిల్లేశ్వర్ రావు, బడంగ్పేట్ ఆర్.ఓ వేణుగోపాల్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మీర్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి కూడ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవస్థానాన్ని సుందరంగా అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి దర్శనంతో మనశ్శాంతి లభించిందని పలువురు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లెలగూడ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా కనబడిందని భక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులు భక్తులు ఉన్నారు.

# బడంగ్ పేట్ సర్కిల్ ను స్వచ్ఛంగా తీర్చిదిద్దుదాం: డిసి త్రిల్లేశ్వర్ రావు

**- జిహెచ్ఎంసి తో బిఎంసి సర్కిల్ లో వేకువజామునే పనులు - శానిటేషన్ డ్రైవ్ చర్యలు,డివిజన్‌ల వారీగా రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ పనులు వేగవంతం**

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శంషాబాద్ జోనల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శానిటేషన్ సమస్యల పరిష్కారానికి కఠిన చర్యలు చేపట్టాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి.ఎస్.వి.యన్. త్రిల్లేశ్వర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక సూచనలను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ సర్కిల్‌లోని డివిజన్ నంబర్లు 57 నుంచి 62 వరకు ప్రతి డివిజన్‌లో రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ సమస్యలు, మురుగు నీటి నిల్వలు, గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారులను తక్షణమే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. 57వ డివిజన్లో వెంకటేశ్వర ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో గుంతల మరమ్మత్తులు, 58వ డివిజన్లో బాలాపూర్

ఎక్స్ రోడ్ పరిసరాల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారం, 59వ డివిజన్లో మురుగు నీరు నిలిచే ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని పలువురు అధికారులకు సూచించారు. అలాగే 60వ డివిజన్లో ప్రధాన బజార్ రోడ్ మరమ్మత్తు, 61వ డివిజన్లో జీవీపీ కాలనీ పరిధిలో అన్ని సమస్యలు, 62వ డివిజన్లో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాల అమలుకు డిప్యూటీ ఇంజినీర్, ఏఈ, శానిటేషన్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారికి చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పరిశుభ్రతే




ప్రధాన లక్ష్యంగా బడంగ్‌పేట్ సర్కిల్‌ను స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని డీసీ త్రిల్లేశ్వర్ రావు స్పష్టం చేశారు.

## శ్రీ భద్రే శ్వర స్వామి దేవాలయం అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న....

- త్వరలో కొత్తగా నిర్మించిన షాపింగ్ సముదాయం ప్రారంభం
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- రెనోవేషన్ కమిటీ చెర్మన్ పటేల్ కిరణ్, సభ్యులు వెల్లడి



తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 30)ఃతెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒక్కటైనా వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ లోని శ్రీ భావిగి భద్రే శ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కోసం ఎంత గానో కృషి చేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఆ టెంపుల్ రెనోవేషన్ కమిటీ చెర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తో పాటు పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశం లో పేర్కొన్నారు. ఈ దేవాలయం ఆవరణలో కొత్తగా నిర్మించిన షాపింగ్ సముదాయంను ప్రారంభం చేయనున్నట్లు వారు చె ప్పార ం. తాం డ ూర ం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు పలువురు అధికారుల చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు కిరణ్ పేర్కొన్నారు. తాండూరు టౌన్ లోని నడి ఒడ్డున వెలసి ఉన్న పవిత్రమైన శ్రీ భావిగి భద్రప్ప స్వామి దేవాలయం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, వీర శైవ సమాజం పెద్దలు, తాండూరు లోని పలువురి సూచనలు తీసుకుంటూ ఆలయ అభివృద్ధి కీ శ్రీకారం చుట్టి నట్లు చెప్పారు.ముందుగా దాసోహ భవనం నిర్మించిన వెంటనే రాష్ట్ర దేవాదాయ శాఖ వారి సలహాల మేరకు ఇక్కడ ఉన్న పురాతనమైన షాపింగ్ కంప్లెక్స్ అతి దుస్థితి లో ఉందని గుర్తించి, ఇక్కడనే ఉంటున్న దుకాణల దారుల ఇష్ట పూర్వకంగా పాత వాటిని కూల్చి వేసి కొత్తగా నిర్మాణానికి శ్రీకారంచుట్టి దాదాపుగా పూర్తి చేసినట్లు చెప్పారు. కొందరు గిట్టని వారు కొన్ని అడ్డంకులు సృష్టించిన అందరి సహకారం మేరకు పూర్తి చేసినట్లు పటేల్ కిరణ్ పేర్కొన్నారు.

# దైవానుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**★వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వరుడికి కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 30): దైవానుగ్రహం చేకూరి ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు ఆకాంక్షించారు. సమాజంలో మంచిని పెంచి చెడును నియంత్రించే భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు తమవంతు సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈమేరకు వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని మంగళవారం హైద్రాబాద్ కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఉత్తర ద్వారా వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ సమాజంలో శాంతిని కాంక్షిం చేవారంతా భక్తిభావాలు అలవర్చుకోవాలని కోరారు.